# యెహోషువ 20వ అధ్యాయము

## ఆశ్రయపురములు

1 మరియు యెహోవా యెహోషువకు సెలవిచ్చిన దేమనగా 2 –నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము – తెలియకయే పొరబాటున
ఒకని చంపిన నరహంతకుడు పారిపోవుటకు నేను మోషే నోట మీతో పలికించిన ఆశ్రయపురములను మీరు ఏర్పరచుకొనవలెను.
3హత్యవిషయమైన ప్రతిహత్య చేయువాడు రాకపోవునట్లు అవి మీకు ఆశ్రయపురములగును. 4 ఒకడు ఆ పురములలో ఒకదానికి
పారిపోయి ఆ పురద్వారమునొద్ద నిలిచి, ఆ పురము యొక్క పెద్దలు వినునట్లు తన సంగతి చెప్పిన తరువాత, వారు పురములోనికి వానిని
చేర్చుకొని తమయొద్ద నివసించుటకు వానికి స్థలమియ్యవలెను. 5 హత్యవిషయములో ప్రతి హత్య చేయువాడు వానిని తరిమిన యెడల
వానిచేతికి ఆ నరహంతకుని అప్పగింపకూడదు; ఏలయనగా అతడు పొరబాటున తన పొరుగువాని చంపెనుగాని అంతకుమునుపు
వానియందు పగపట్టలేదు. 6 అతడు తీర్పు నొందుటకై సమాజము నెదుట నిలుచు వరకును, తరువాత ఆ దినములోనున్న యాజకుడు
మరణము నొందువరకును ఆ పురములోనే నివసింపవలెను. తరువాత ఆ నరహంతకుడు ఏ పట్టణమునుండి పారిపోయెనో ఆ పట్టణ
మునకును తన యింటికిని తిరిగి రావలెను. 7 అప్పుడు వారు నఫ్తాలీయుల మన్యములోని గలిలయలో కెదెషును, ఎఫ్రాయిమీయుల వ
ఌన్యమందలి షెకెమును, యూదా వంశస్థుల మన్యమందలి హెబ్రోనను కిర్యతర్బాను ప్రతిష్ఠపరచిరి. 8 తూర్పు దిక్కున యొర్దాను అద్దరిని
యెరికో నొద్ద రూబేనీయుల గోత్రములోనుండి మైదానముమీదనున్న అరణ్యములోని బేసెరును, గాదీయుల గోత్రములోనుండి గిలాదుల
ోని రామోతును, మనష్షీయుల గోత్రములోనుండి బాషానులోని గోలానును నియమించిరి. 9 పొరబాటున ఒకని చంపినవాడు సమాజము
ఎదుట నిలువక మునుప అక్కడికి పారిపోయి హత్యవిషయమై ప్రతిహత్య చేయువానిచేత చంపబడక యుండునట్లు ఇశ్రాయేలీయులకం
దరికిని వారిమధ్య నివసించు పరదేశులకును నియమింపబడిన పురములు ఇవి.

**Joshua 20 :** ***The law concerning the cities of refuge.*** 20:1 The LORD also spake unto Joshua, saying, 20:2 Speak to the children of Israel, saying, Appoint out for you cities of refuge, whereof I spake unto you by the hand of Moses: 20:3 That the slayer that killeth *any* person unawares *and* unwittingly may flee thither: and they shall be your refuge from the avenger of blood. 20:4 And when he that doth flee unto one of those cities shall stand at the entering of the gate of the city, and shall declare his cause in the ears of the elders of that city, they shall take him into the city unto them, and give him a place, that he may dwell among them. 20:5 And if the avenger of blood pursue after him, then they shall not deliver the slayer up into his hand; because he smote his neighbour unwittingly, and hated him not beforetime. 20:6 And he shall dwell in that city, until he stand before the congregation for judgment, *and* until the death of the high priest that shall be in those days: then shall the slayer return, and come unto his own city, and unto his own house, unto the city from whence he fled. 20:7 And they appointed Kedesh in Galilee in mount Naphtali, and Shechem in mount Ephraim, and Kirjath-arba, which *is* Hebron, in the mountain of Judah. 20:8 And on the other side Jordan by Jericho eastward, they assigned Bezer in the wilderness upon the plain out of the tribe of Reuben, and Ramoth in Gilead out of the tribe of Gad, and Golan in Bashan out of the tribe of Manasseh. 20:9 These were the cities appointed for all the children of Israel, and for the stranger that sojourneth among them, that whosoever killeth *any* person at unawares might flee thither, and not die by the hand of the avenger of blood, until he stood before the congregation.